హెచ్ఐవీ కేసులను తగ్గించేందుకు కృషి చేయాలి

- కలెక్టర్ నారాయణరెడ్డి
- సంచార సమీకృత హెచ్ఐవీ పరీక్ష వాహనం ప్రారంభం

వాహన ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ నారాయణరెడ్డి

నీలగిరి, సెప్టెంబర్ 6 : జిల్లాలో హెచ్ఐవీ కేసులను తగ్గించేందుకు వైద్యా ఆరోగ్యశాఖ కృషి చేయాలని కలెక్టర్ నారాయణరెడ్డి సూచించారు. ఎయిడ్స్ నియంత్రణ కోసం రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ద్వారా జిల్లాకు కేటాయించిన సంచార సమీకృత హెచ్ఐవీ పరీక్ష వాహనం శుక్రవారం ఆయన కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జెండా ఊపి ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాలు, వాహన సౌకర్యం లేని ప్రాంతాల్లో కేసుల గుర్తింపు, బాధితులకు చికిత్స అందించేందుకు ఈ వాహనం బాగా ఉపయోగపడుతుందన్నారు. ఎక్కడైనా పాజిటివ్ కేసులు వస్తే చికిత్స అందించడానికి అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో 10జిల్లాలకు కేటాయించగా, అందులో నల్లగొండ ఒకటన్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డీఎంహెచ్ఓ వేణుగోపాల్‌రెడ్డి, డాక్టర్ అరుంధతి, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ కల్యాణచక్రవర్తి, జిల్లా ఎయిడ్స్ ప్రాజెక్ట్ మేనేజర్ సుధాకర్, సూపర్‌వైజర్ సంపతయ్య ఉన్నారు.

బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గం

మిర్యాలగూడ, సెప్టెంబర్ 6: బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గాన్ని స్థానిక ఇండోర్ స్టేడియంలో నియమించారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా పట్టణానికి చెందిన డాక్టర్ టి.ప్రశాంత్, పి.నవీన్‌కుమార్ నియమిస్తూ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఉత్తర్వులు జారీ చేసింది.కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి తోట రంగారావు, జిల్లా కోచ్ రామకృష్ణ, రాహుల్‌పాల్గొన్నారు.

జాతీయ స్థాయి ఫుట్ బాల్ పోటీలకు మాడ్గులపల్లి విద్యార్థి

అక్షర

మాడ్గులపల్లి, సెప్టెంబర్ 6: మండలంలోని ఇందుగుల గ్రామానికి చెందిన కోడూరు వెంకన్న కుమార్తె అక్షర జాతీయ స్థాయి సబ్ జూనియర్ ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైంది. మహబూబ్‌నగర్ జిల్లా కల్వకుర్తిలో జూలైలో నిర్వహించిన సబ్ జూనియర్ జిల్లా స్థాయి పోటీల్లో అక్షర ప్రతిభ చూపగా జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈనెల 8న మధ్యప్రదేశ్‌లో జరిగే అండర్-14 జాతీయ స్థాయి ఫుట్ బాల్ పోటీల్లో అక్షరరాష్ట్రం తరుపున పాల్గొనున్నది. అక్షర నల్లగొండలోని బీసీ వెల్ఫేర్ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్నది.

క్రీడలతో మానసికోల్లాసం

బహుమతులు ప్రదానం చేస్తున్న ఎస్ఐ తదితరులు

చందంపేట(నేరేడుగొమ్ము), సెప్టెంబర్ 6 : క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని నేరేడుగొమ్ము ఎస్ఐ సతీశ్ పేర్కొన్నారు. నేరేడుగొమ్ము ఆదర్శ పాఠశాలలో శుక్రవారం ఎస్‌జీఎఫ్-68 క్రీడల ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సీఎస్ ఫౌండేషన్ చైర్మన్ గిరి, ప్రిన్సిపాల్ శ్రీలత, ఉపాధ్యాయులు బిక్యనాయక్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సాగర్‌కు వరద జోరు .. 12 క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదల

నందికొండ, సెప్టెంబర్ 6 : నాగార్జునసాగర్ డ్యాంకు వరద జోరు తగ్గకపోవడంతో డ్యాం 12 క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి నాగార్జునసాగర్ రిజర్వాయర్‌కు 1,39,851 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతుండడం తోడ్యాం క్రస్ట్ గేట్లను ఉదయం 2 గేట్లతో ప్రారంభించి క్రమంగా పెంచుకుంటూ 12 గేట్ల 97,080 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్ రిజర్వాయర్ పూర్తి స్థాయి నీటి మట్టం 590 అడుగులకు 589.90(311.7462 టీఎంసీలు) అడుగుల మేర నీరు నిల్వ ఉంది. ఎడమ కాల్వ ద్వారా 2,608 క్యూసెక్కులు, కుడి కాల్వ ద్వారా 9,490 క్యూసెక్కులు, ప్రధాన జలవిద్యుత్ కేంద్ర ద్వారా 29273 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1,800 క్యూసెక్కులు, వరద కాల్వ ద్వారా 600 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్ రిజర్వాయర్ నుంచి1,39,951 క్యూసెక్కుల అవుట్ ఫ్లోను కొనసాగిస్తున్నారు.

ఎడమ కాల్వకు నీటి విడుదల

ఎడమ కాల్వకు గండి పడడంతో ఈ నెల 1న మధ్యాహ్నం ఎడమ కాల్వకు నీటి విడుదలను నిలపుదల చేశారు. తిరిగి వారం రోజుల తర్వాత శుక్రవారం ఎడమ కాల్వకు నీటి విడుదలను ఎన్నెస్పీ అధికారులు ప్రారంభించారు.

ఆన్‌లైన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలి: ఏడీఏ వెంకటరవీంద్ర

త్రిపురారం, సెప్టెంబర్ 6: రుణమాఫీకి సంబంధించిన ఆన్‌లైన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని హాలియా ఏడీఏ వెంకటరవీంద్ర అన్నారు. మండల కేంద్రంలోని రైతువేదికలో శుక్రవారం నిర్వహిస్తున్న ఆన్‌లైన్ ప్రక్రియ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. మండలంలో 1650 మంది రైతులకుగాను మూడు రోజులుగా 500 మంది రైతులకు మాత్రమే ఆన్‌లైన్ చేయడం జరిగిందని, సర్వర్ నిదానంగా ఉండడం ద్వారా ప్రక్రియ నెమ్మదిగా జరుగుతుందని, రైతులు సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఏఓ పార్వతీచౌహాన్, ఏఈఓలు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం 16 K to 18K, ఏజెంట్ కమిషన్ 6K Ph: 9640258899/9640468899.
NT-331758

KIDNY STONES
★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్‌లేని హోమియో పరిష్కారం, 47 సం. అనుభవంతో 100% గ్యారంటీ, జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580
NT- 332617

HOUSE FOR SALE
★4BHK Duplex Villa 2200 Sft. in 300 Yds. in Doctors Cly., Behind White House, S/F, Just 10 Min. Walk to Metro, Malls. Rs. 3.50 Cr. 7671062499.
NT-326244

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

RETIRED POLICE SUB INSPECTOR (SI) కావలెను.
యాడ్ ఏజెన్సీ కోసం సబ్ ఇన్‌స్పెక్టర్ ర్యాంకులో రిటైర్డ్ పోలీసు అధికారిని కన్సల్టెంట్‌గా నియమించుకోడానికి వెతుకుతున్నాము. నెలవారీ వేతనం నెలకు రూ. 30,000/- నెలలో 10 రోజులు మాత్రమే పని దినాలు.
వివరాల కోసం సంప్రదించండి
Suryodaya Colony Near Kamineni Hospital, LB Nagar Hyderabad-500074
Cell: 8499000333
You Can Also Send your Details to hrsribalajiads@gmail.com

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | చౌటుప్పల్: 9182777638

గణేశ్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

- ఎస్పీ శరత్‌చంద్రపవార్
- ఉత్సవ కమిటీ నిర్వాహకులకు పలు సూచనలు

నకిరేకల్ : వినాయక మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నందికొండ : దయ్యాల గండి ప్రాంతంలో అధికారులకు సూచనలు చేస్తున్న మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్

నీలగిరి, సెప్టెంబర్ 6: గణేశ్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్పీ శరత్‌చంద్ర పవార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. డీజే నిర్వాహకులు మండపాల వద్ద, ఊరేగింపుకు గాని ఏర్పాటు చేయొద్దొని సూచించారు. నిర్వాహకులు స్పీకర్లను తక్కువ సౌండ్‌తో రాత్రి 10 గంటల వరకు మాత్రమే వినియోగించాలని పేర్కొన్నారు. పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలకు ఇతర ప్రార్థనా మందిరాలకు ఇబ్బంది కలిగించొద్దని సూచించారు. మండప నిర్వాహకులు https://policeportal.tspolice.gov.in/index.htm నందు వివరాలు పొందుపరిచి సంబంధిత పోలీస్ స్టేషన్లలో అందజేయాలన్నారు.

మండప నిర్వాహకులు పాటించాల్సిన నిబంధనలు:

- మండపం ఏర్పాటుకు అన్ని శాఖల అనుమతులు తీసుకోవాలి.
- విద్యుత్ శాఖ అనుమతితోనే కనెక్షన్ పొందాలి.
- ప్రమాదాలు జరుగకుండా నాణ్యమైన వైరును ఉపయోగించాలి.
- మండపాల నిర్వాహకులు మండపాల కమిటీ వివరాలు, ఫోన్‌నంబర్లను అందుబాటులో ఉంచాలి.
- గణేశ్ మండపంలో 24గంటలు ఇద్దరు వలంటీర్లు ఉండే విధంగా చూడాలి.
- సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులను నమ్మకూడదు.ఎవ్వరికైనా సందేహాలు ఉంటే డయల్ 100కి సమాచారం అందించాలి.

ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించేలా చర్యలను చేపట్టాలి

నందికొండ : గణేశ్ నవరాత్రులు ముగిసే వరకు విద్యుత్, పోలీస్, మున్సిపాలిటీ వ్యవస్థలు సమన్వయంతో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత అన్నారు. నందికొండలోని వినాయక నిమజ్జన ప్రదేశాలను అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. హిల్‌కాలనీలోన దయ్యాల గండి, తెలంగాణ, ఆంధ్ర సరిహద్దులోని కొత్త వంతెన ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం నాగార్జునసాగర్ డ్యాంను సందర్శించి క్రస్ట్ గేట్ల ద్వారా కొనసాగుతున్న నీటి విడుదలను తిలకించారు. వీరితో తాసీల్దార్ సరోజిని, కమిషనర్ శ్రీనివాస్, సీఐ బీసన్న, ఆర్ఐ శ్రీనివస్, ఎస్ఐలు పాల్గొన్నారు.

వినాయక మట్టి విగ్రహాలు పంపిణీ

నకిరేకల్: ప్రభుత్వం ఏర్పాటుచేసిన మట్టి విగ్రహాలను శుక్రవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పట్టణ ప్రజలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలయ్య, ఇన్‌ఛార్జి చైర్‌పర్సన్ మురారిశెట్టి ఉమారాణి కృష్ణమూర్తి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మట్టి గణపతులను పూజించాలి

కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీచరణ్

రామగిరి : పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలనే పూజించాలని కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీచరణ్ అన్నారు. నల్లగొండ గడియారం సెంటర్‌తోపాటు పట్టణంలో ఆ ఫౌండేషన్, కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మట్టితో చేసి విగ్రహాలకే ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

21 ఏండ్లుగా 'మట్టి గణనాథులే

శ్రీహనుమాన్ సేవ సమితి ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా 21 ఏండ్లుగా నల్లగొండ వీటీకాలనీ సెంటర్‌లోని శ్రీపంచముఖ హనుమాన్ ఆలయంలో 'మట్టి గణనాథుని' ఏర్పాటు చేసి అందరిలో స్ఫూర్తినింపుతున్నారు. వినాయక చవితి రోజు తొలి పూజలు కొన్నేండ్లుగా ప్రముఖులు ఇక్కడ నిర్వహించి ప్రారంభిస్తారు. అలాగే నిమజ్జన శోభయాత్రను హనుమాన్ నగర్ పాతబస్తీలోని 1వ విగ్రహం వద్ద ప్రారంభించడం అనవాయితీగా వస్తుంది.

- మిర్యాలగూడటౌన్: పట్టణంలో తలకోల శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన మట్టి వినాయక విగ్రహాలను మున్సిపల్ చైర్మన్ తిరునగరుభార్గవ్ టూటౌన్ సీఐ నాగార్జునతోకలిసి పంపిణీ చేశారు. 9 ఏండ్లుగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న శ్రీధర్ రెడ్డి ని ఆయన అభినందించారు.
- హాలియా: మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మట్టి వినాయక విగ్రహాలను మున్సిపల్ చైర్‌పర్సన్ యడవల్లి అనుపమా నరేందర్‌రెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో కమిషనర్ రామదుర్గారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో జ్వర సర్వే పకడ్బందీగా చేపట్టాలి

సమావేశంలో మాట్లాతున్న ఎంపీడీఓ కరుణాకర్‌రావు

అడవిదేవులపల్లి, సెప్టెంబర్ 6: గ్రామాల్లో జ్వర సర్వేను పకడ్బందీగా చేపట్టాలని ఎంపీడీఓ కరుణాకర్‌రావు అన్నారు. స్థానిక పీహెచ్‌సీ సెంటర్‌ను శుక్రవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. అధిక వర్షాల దృష్ట్యా గ్రామ ప్రజలకు ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు అందుబాటులో ఉండాలని అన్నారు. అనంతరం జడ్పీహెచ్ఎస్‌ను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీఓ మొహిసిన్ బిన్ అహ్మద్, సీహెచ్ఓ షహీద్, ఫయాజ్, ఉమామహేశ్వర్, రవికుమార్ పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి

త్రిపురారం : ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు గ్రామాల్లో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని పీహెచ్‌సీ వైద్యుడు రమావత్ శంకర్‌నాయక్ అన్నారు. శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. శనివారం నుంచి జరిగే జ్వర సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు కార్యక్రమంలో సీహెచ్‌వో మాతంగి వెంకటయ్య, పుట్ట గోపాల్‌రెడ్డి, ఏఎన్ఎం నూర్జహాన్, మీనా, లలిత, సిబ్బంది పాల్గొన్నారు.

'పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి'

మాడ్గులపల్లి, సెప్టెంబర్ 6: ఇటీవల కురిసిన వర్షాలకు గుర్రప్పగూడెం, ఆగామోత్కూర్, చిరుమర్తి, బొమ్మకల్ గ్రామాల్లో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు. వ్యవసాయాధికారులు క్షేత్ర స్థాయిలో పంటను అంచనా వేసి ప్రభుత్వానికి నివేదించి పరిహారం అందేలా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో గంజి మల్లయ్య, గంజి కరుణాకర్, శ్రీనివాస్, మల్లయ్య, పున్నా వెంక న్న, మిర్యాల కరుణాకర్ పాల్గొన్నారు.

ఆసిఫ్ నెహర్ కాల్వ ద్వారా చెరువులు, కుంటలు నింపాలి : సీపీఎం

సమావేశంలో మాట్లాతున్న తుమ్మల వీరారెడ్డి

కట్టంగూర్, సెప్టెంబర్ 6 : ఆసిఫ్ నెహర్ కాల్వ ద్వారా మండలంలోని చెరువులు, కుంటలు నింపాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి అన్నారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాల్వలో పూర్తిగా పూడికతో నిండిపోవడంతో రైతులకు సకాలంలో సాగునీరు అందడం లేదన్నారు. ఆసిఫ్‌నహర్ కాలువ మండలంలో రెండు పాయల ద్వారా 14 గ్రామాల్లోని పది చెరువులు నిండుతాయన్నారు. కాలువ మరమ్మతులకు నిధులు కేటాయించి పూడికతీత చేపట్టాలని డిమాండ్ చేవారు. సమావేశంలో మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, సభ్యులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ టీఎస్ మండల కార్యవర్గాలు

పాంపాటి శ్రీనివాసు,మంత్రాల సురేందర్ రెడ్డి, మంచుకంటి మధు, చెన్ను వెంకట్‌రెడ్డి

నిడమనూరు, సెప్టెంబర్ 6 : పీఆర్‌టీయూటీఎస్ నిడమనూరు మండల శాఖ అధ్యక్షుడిగా పాంపాటి శ్రీనివాసులు ఎనిమిదో సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో జిల్లా అధ్యక్షుడు డీవీఎస్ ఫణి కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అధ్యక్షుడిగా శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి మంత్రాల సురేందర్‌రెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడు జి.కోటయ్య, ఉపాధ్యక్షుడు ఎన్.సుదర్శన్, కార్యదర్శి ఎ.కోటయ్య, మహిళా కార్యదర్శి మమత, ఉపాధ్యక్షురాలు డి.లీలావతి లను ఎన్నుకున్నారు. సమావేశంలో ఎంఈఓ బాలు నాయక్, నోడల్ అధికారి లావూరి వెంకన్న, హెచ్ఎం మంద సైదులురావు గౌతమ్, కొప్పోజు శ్రీనివాస్, గుంటోజు నవీన్ కుమార్, గుర్రాల సోమయ్య, అమ్మిరెడ్డి వెంకట్‌రెడ్డి, నాగయ్య, శ్రీధర్ తదితరులున్నారు.

అనుముల మండల కార్యవర్గం

హాలియా :అనుముల మండల పీఆర్టీయుటీఎస్ కార్యవర్గాన్ని శుక్రవారం హాలియాలో ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా మంచుకంటి మధు, ప్రధాన కార్యదర్శిగా చెన్ను వెంకట్‌రెడ్డిని ఎన్నుకున్నారు. అసోసియేట్ అధ్యక్షుడిగా శివప్రసాద్, రాములు, ఉపాధ్యక్షులుగా కుంచం హరివర్ధన్, మహిళ ఉపాధ్యక్షురాలిగా సత్యవతి, మండల కార్యదర్శిగా అహ్మద్, మహిళ కార్యదర్శిగా దివ్యలక్ష్మిని ఎన్నుకున్నారు.

బైరు మల్లయ్యకు నివాళి

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 6 : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు, సీపీఎం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు బైరు మల్లయ్య వర్ధంతిని ఔరవాణి లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో పండ్ల పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎస్ఆర్ వెంకటేశ్వర్లు, బైరు నరేందర్, బైరు భాస్కర్, బైరు అశోక్ పాల్గొన్నారు.

రేపు కూరెళ్ల విఠలాచార్యకు సన్మానం

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 6: దాశరథి పురస్కార గ్రహీత, కూరెళ్ల గ్రంథాలయ వ్యవస్థాపకుడు డాక్టర్ విఠలాచార్యకు ఆదివారం నల్లగొండ విశ్వకర్మ భవన్‌లో సాహిత్య సామాజిక సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో పౌర సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు కమిటీ అధ్యక్షులు దాసోజు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కన్నెకంటి సత్యనారాయణ చారి, కన్వీనర్ పెందోట సోము శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విఠలాచార్యకు ఇటీవల పద్మశ్రీ అవార్డు స్వీకరించడంతో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఎరువులు అధికధరలకు అమ్మితే కేసు మోదుచేస్తాం : ఏఓ

మిర్యాలగూడటౌన్ : ఎరువుల దుకాణ దారులు యూరియా ఎక్కువ ధరలకు అమ్మితే వారపై పీడీయాక్ట్ కేసులు నమోదుచేస్తామని ఏఓ డి.సైదానాయక్ అన్నారు. పలు ఎరువుల దుకాణాలు, ఎన్‌డీసీఎంఎస్‌లను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. రైతులు అందుబాటులో ఉన్న సహకార సంఘాలు, ఎన్‌డీసీఎంఎస్‌ల లో తీసుకోవాలని కోరారు.

అదుపు తప్పి లారీ బోల్తా

పెద్దఅడిశర్లపల్లి,సెప్టెంబర్ 6 మండలంలోని అంగడిపేట శివారులో శుక్రవారం లారీ అదపు తప్పి బోల్తా పడింది. ఏకేబీఆర్ ఎగువన కొనసాగుతున్న లిఫ్ట్ పనులకు పెద్ద పైపులైను తరలిస్తుండగా అంగడిపేట నుంచి పీఏపల్లి రహదారిపై లారీ బోల్తా పడింది. బరువైన పైపులైను తరలిస్తున్న డ్రైవర్ మద్యం మత్తులో ఉండడమే ప్రమాదానికి కారణమని స్థానికులు తెలుపుతున్నారు. ఘటన స్థలాన్ని ఇరిగేషన్ ఏఈ శిల్ప పరిశీలించి పైపులను లిఫ్ట్ వద్దకు తరలించారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 6 : దేవరకొండ మండలం ముదిగొండ వాగు నుంచి కొండమల్లేపల్లికి అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లనుఎస్ఐ రాంమ్మూర్తి శుక్రవారం పట్టుకున్నారు. ట్రాక్టర్ యజమాని రమావత్ లాలూ నాయక్ అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు తెలిపారు.

ప్రైవేట్ ఆసుపత్రులు నిబంధనలను పాటించాలి

- డీఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్

చందంపేట : పీహెచ్‌సీలో వైద్య సేవలను తెలుసుకుంటున్న డీఎంహెచ్ఓ శ్రీనివాస్

మిర్యాలగూడ, సెప్టెంబర్ 6: ప్రైవేట్ ఆసుపత్రులు ప్రభుత్వ నిబంధనలను పాటించాలని డీఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్ సూచించారు. మిర్యాలగూడలో శుక్రవారం నిర్వహించిన ఐఎంఏ సమావేశంలో పాల్గొని ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ప్రతి ప్రైవేట్ ఆసుపత్రుల్లో బోర్డులపై డాక్టర్ల, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ల వివరాలను, ఫీజుల వివరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఆయా ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యం, వైద్యులు పాల్గొన్నారు.

విధుల పట్ల అలసత్వం వహించొద్దు

చందంపేట : ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్న వైద్యులు, సిబ్బంది విధుల పట్ల అలసత్వం వహించొద్దని డీఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో సెలైన్ ఎక్కించి ఉన్న విద్యార్థిని ప్రశ్నించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం దవాఖానలో మందులను పరిశీలించారు. ఆయన వెంట డిప్యూటీ డీఎంహెచ్ఓ కేస రవి, వైద్యాధికారి చందులాల్, సూపర్‌వైజర్ నిరంజన్, భాస్కర్, వైద్య సిబ్బంది ఉన్నారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్ : ఎమ్మెల్యే బీఎల్ ఆర్

గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందచేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, సెప్టెంబర్ 6: క్రీడలతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. స్థానిక ఎన్ఎస్పీ క్యాంప్ ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి అండర్-11 బాలబాలికల బ్యాడ్మింటన్ పోటీల ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పట్టణంలో రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో టోర్నమెంట్ ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రశాంత్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ అంజయ్య, తోట రంగారావు, నవీన్‌కుమార్, యువీఎన్.బాబు, రామకృష్ణ, నేతి రాహుల్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి : డీఎస్పీ రాజశేఖర్‌రాజు

రహదారిని పరిశీలించి పోలీసులకు, అధికారులకు సూచలను చేస్తున్న డీఎస్పీ రాజశేఖర్‌రాజు

మిర్యాలగూడ, సెప్టెంబర్ 6: మిర్యాలగూడలో రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్నట్లు డీఎస్పీ రాజశేఖర్ రాజు తెలిపారు. స్థానిక నార్కట్‌పల్లి- అద్దంకి రహదారిని, వై జంక్షన్‌ను, నందిపాడు క్రాస్‌రోడ్డును, చిల్లాపురం,చింతపల్లి క్రాస్ రోడ్డును, ఈదులగూడెం జంక్షన్‌ను శుక్రవారం ఆయన పరిశీలించి పోలీసులకు సూచనలు చేశారు.కార్యక్రమంలో టూటౌన్ సీఐ నాగార్జున, ట్రాఫిక్ ఎస్ఐ మోహన్, రహదారి అధికారులు, ఎం వీఐ, ఆర్‌అండ్‌బీ అధికారులు పాల్గొన్నారు.

రూరల్ పోలీస్ స్టేషన్ తనిఖీ

మిర్యాలగూడ రూరల్ : మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్‌ను డీఎస్పీ రాజశేఖర్ రాజు శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేశ్ నిమజ్జనానికి ఈ సారి నీరు తక్కువగా ఉన్న కారణంగా దామరచర్ల మండలం వాడపల్లి, నిడమనూరు మండలం 14వ మైలు రాయివద్ద, నాగార్జునసాగర్ సమీపంలోని దయ్యాల గండి వద్ద నిమజ్జనానికిఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో రూరల్